TELANGANA CAPITAL సంపుటి 01 | సంచిక 20

# తెలంగాణ క్యాపిటల్

నిజం.. నిజాయితీ.. నిబద్ధత

TELANGANA CAPITAL NEWS

www.telanganacapitalnews.com

కాంప్లిమెంటరీ కాపీ | కరీంనగర్, పెద్దపల్లి, సిరిసిల్ల, జగిత్యాల | మంగళవారం 30 ఏప్రిల్ 2024 | పేజీలు 6









## గిట్లయితే ఎలా గెలిసేది!

కరీంనగర్‌లో కాంగ్రెస్ పట్టు కోల్పోతోందా! విద్యార్థి యువజన సంఘాలపై పట్టింపేదీ..?

యువ నాయకులను నిర్లక్ష్యం చేస్తున్న వెలిచాల!

రాజేందర్ రావుపై యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకుల గుస్సా

ప్రచారంలో కనిపించని ఆ రెండు విభాగాల నేతలు పార్టీలో ప్రాధాన్యం కరువైందని ఆవేదన

పార్టీలో పరిణామాలతో కాంగ్రెస్ గెలుపుపై అనుమానాలు..?

2

(తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్ బ్యూరో)

జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారం జోరందుకుంది. ఇప్పటికే పలు పార్టీల నేతలు తెల్లారి నిద్ర లేచినప్పటి నుంచి ప్రచారంలోనే ఉండిపోతున్నారు. ఎవరికి వారుగా గెలిచి తీరాల్సిందేనంటూ తీవ్రంగా శ్రమిస్తున్నారు. రోడ్ షోలు, ఇంటింటికి ప్రచారం, స్ట్రీట్ కార్నర్ మీటింగులు అంటూ బిజీబిజీగా గడుపుతున్నారు. నియోజకవర్గ ప్రజల కోసం తాము చేసిన, చేయబోతున్న పనులను వివరించేలా ప్రచారం చేస్తున్నారు. ఇంతవరకు బాగానే ఉన్నా.. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల జిల్లాలోని అనుబంధ సంఘాలను మాత్రం లెక్క చేయడం లేదు. ఎన్నికల వేళ వారిపై పెద్దగా దృష్టి సారించడం లేదు. దాంతో ఇప్పుడు ఆ నేతలంతా అసంతృప్తితో ఉన్నారని వినికిడి. ఇంతకాలం పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా ఉన్నా పార్టీ అనుబంధ సంఘ నేతలకు.. ప్రచారంలో ప్రాధాన్యం ఇవ్వకపోవడంపై ఆగ్రహానికి గురవుతున్నారు. ప్రతీ సంఘంలోనూ వందలాది సంఖ్యలో కార్యకర్తలు ఉన్నారు. వీళ్లను పట్టించుకునే వారు లేక.. ప్రచారంలోనూ కనిపించడం లేదు.

బీఆర్ఎస్‌కు బెజ్జంకి మాజీ సర్పంచ్ దంపతుల రాజీనామా

6



4

కేటీఆర్.. ఒక్క రేషన్ కార్డైనా ఇచ్చారా..?

## మే 8న ఎములాడకు మోదీ రాక?

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ వచ్చే నెల 8న కరీంనగర్ పార్ల మెంట్ నియోజకవర్గంలో ప్రచారం నిర్వహించే అవకాశముంది. ఈ మేరకు ప్రధానమంత్రి కార్యాలయం నుండి రాష్ట్ర కార్యాలయానికి సమాచారం పంపింది. పార్టీ వర్గాల సమాచా రం మేరకు.. ఆరోజు ఉదయం కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని వేముల వాడలో పర్యటిస్తారు. జిల్లా నాయకత్వం సభాస్థలి, ఏర్పాట్లపై దృష్టి సారించింది.



5

GENERAL NEWS

# గిట్లయితే ఎట్లా గెలిసేది!

**కరీంనగర్‌లో కాంగ్రెస్ పట్టు కోల్పోతోందా!**

**విద్యార్థి యువజన సంఘాలపై పట్టింపేదీ..?**

**యువ నాయకులను నిర్లక్ష్యం చేస్తున్న వెలిచాల!**

**రాజేందర్ రావుపై యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకుల గుస్సా**

**ప్రచారంలో కనిపించని ఆ రెండు విభాగాల నేతలు**

**పార్టీలో ప్రాధాన్యం కరువైందని ఆవేదన**

**యువ ఓటర్లలో అవగాహన తేవడంలో వీరిదే ప్రధాన పాత్ర**

**పార్టీలో పరిణామాలతో కాంగ్రెస్ గెలుపుపై అనుమానాలు..?**

(తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్ బ్యూరో)

జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారం జోరందుకుంది. ఇప్పటికే పలు పార్టీల నేతలు తెల్లారి నిద్ర లేచినప్పటి నుంచి ప్రచారంలోనే ఉండిపోతున్నారు. ఎవరికి వారుగా గెలిచి తీరాల్సిందేనంటూ తీవ్రంగా శ్రమిస్తున్నారు. రోడ్ షోలు, ఇంటింటికి ప్రచారం, స్ట్రీట్ కార్నర్ మీటింగులు అంటూ బిజీబిజీగా గడుపుతున్నారు. నియోజకవర్గ ప్రజల కోసం తాము చేసిన, చేయబోతున్న పనులను వివరించేలా ప్రచారం చేస్తున్నారు. ఇంతవరకు బాగానే ఉన్నా.. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల జిల్లాలోని అనుబంధ సంఘాలను మాత్రం లెక్క చేయడం లేదు. ఎన్నికల వేళ వారిపై పెద్దగా దృష్టి సారించడం లేదు. దాంతో ఇప్పుడు ఆ నేతలంతా అసంతృప్తితో ఉన్నారని వినికిడి. ఇంతకాలం పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా ఉన్నా పార్టీ అనుబంధ సంఘ నేతలకు.. ప్రచారంలో ప్రాధాన్యం ఇవ్వకపోవడంపై ఆగ్రహానికి గురవుతున్నారు. ప్రతీ సంఘంలోనూ వందలాది సంఖ్యలో కార్యకర్తలు ఉన్నారు. వీళ్లను పట్టించుకునే వారు లేక.. ప్రచారంలోనూ కనిపించడం లేదు.

### యూత్ ఓటర్లే ఎక్కువ..

కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో యూత్ ఓటర్ల సంఖ్య ఎక్కువ. పార్లమెంట్ ఎన్నికల్లో యువత ఓట్లే కీలకంగా మారనున్నాయని రాజకీయ విశ్లేషకులు సైతం అంచనా వేస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో యువత ఓట్లు రాజకీయ పార్టీలపై పెను ప్రభావం చూపనున్నాయని వారు స్పష్టం చేస్తున్నారు. అయితే.. ఏ ఎన్నికల్లో చూసినా యువత ఓటు వేయడానికి దూరంగా ఉంటోంది. చాలా వరకు ఓటర్లు ఓటు వేసేందుకు ఆసక్తి చూపడం లేదు. దాంతో ప్రతిసారీ వారి వల్ల కాస్త ఓటింగ్ శాతం తగ్గుతున్నట్లుగానే లెక్కలు చెబుతున్నాయి. ఆ యూత్ ఓటర్లను ఆకట్టుకోవాలంటే పార్టీల యువజన, విద్యార్థి సంఘాల పాత్ర కీలకం అని చెప్పాలి. యువత ఓట్లను రాబట్టడంలో యువజన, విద్యార్థి సంఘాలు ప్రతిసారి కృషి చేస్తాయి. కానీ.. ఇప్పటివరకు ఆయా విభాగాల్లో పదవులు ఇవ్వడం వరకే పార్టీ పరిమితం అవుతోంది. వారిని ఎన్నికల ప్రచారంలో పాల్గొనేలా ఎక్కడా ప్రోత్సహించినట్లుగా కనిపించడం లేదు. ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ వీరి సేవలను ఉపయోగించుకోలేకపోతోంది. వీరు లేక యువత ఓట్లను అడిగే వారు కరువయ్యారు. ఎంతసేపు గ్రామాలు, డివిజన్లు అంటూ తిరుగుతున్న నేతలు.. కాలేజీల్లో, ఇతర పట్టణాల్లో ఉన్న యూత్ ఓట్లను ఎలా రాబడుతారో వారికే తెలియాలి మరి. గెలుపు ఓటములను శాసించే స్థాయిలో ఉన్న ఓటర్ల పట్ల నిర్లక్ష్యం చేస్తుండడంతో కాంగ్రెస్ పార్టీలోనూ భిన్నస్వరాలు వినిపిస్తున్నాయి. యూత్, విద్యార్థి సంఘాలను పట్టించుకుంటేనే ఆ ఓట్లను రాబట్టుకోగలుగుతామనే అభిప్రాయాలూ వెల్లడవుతున్నాయి.

### ఒక్కో పార్టీకి పలు అనుబంధ సంఘాలు

రాష్ట్రంలో మూడు ప్రధాన పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు ఆయా రంగాల్లో అనుబంధ సంఘాలు పనిచేస్తున్నాయి. వాటిలో ముఖ్యంగా విద్యార్థి సంఘాలు, యువజన సంఘాలు, కుల సంఘాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ సెల్, రైతు సంఘాలు, మహిళా సంఘాలు, కార్మిక సంఘాల నేతలు ఉన్నారు. తమ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం వీరి సేవలను వినియోగించుకోవడం రాజకీయ పార్టీల ప్రధాన బాధ్యత. మండలాలు, గ్రామాల స్థాయిలో వీరితో ప్రచారం చేయించాల్సి ఉంది. స్థానిక ఎన్నికల తరహాలోనే ప్రతీ ఎన్నికకు వీరి సేవలు కూడా ఎంతో ముఖ్యం. కానీ.. ఈ ఎన్నికల్లో మాత్రం వీరిని ఎవరూ పట్టించుకోవడం లేదనే టాక్ నడుస్తోంది. దీంతో అనుబంధ సంఘాల నేతలెవరూ ఇప్పుడు క్షేత్ర స్థాయిలో పార్టీ కోసం పనిచేయడానికి సైతం సిద్ధంగా లేరని తెలుస్తోంది. గత ఎన్నికలలో సర్వం ఒడ్డి పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిన తమకు ఏం ఒరిగిందని వారు రగిలిపోతున్నారు. పార్టీ కోసం పని చేయాలని అని చెప్పగలుగుతున్నారే కానీ, ప్రాధాన్యం ఇవ్వడం లేదని కొంత కోపం వారిలో కనిపిస్తోంది.

### అయోమయంలో కాంగ్రెస్..

ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. పోయిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అంత ఊపు ఉన్నప్పటికీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థి ఓటమి పాలయ్యారు. ఈ ఓటమికి కూడా అనుబంధ సంఘాలను పార్టీ నాయకులలు పక్కన పెట్టడమే అనే ప్రచారం ఉంది. వారిని సరిగా ఉపయోగించుకోలేదని టాక్. అయితే.. తమను పట్టించుకోనిదే తాము ఎలా పనిచేస్తామని పార్టీ ప్రచారానికి, కార్యక్రమాలకు పిలిచి నాథుడే కరువయ్యాడని సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికలకు మరో 13 రోజుల్లో పోలింగ్ జరగనుంది. పది రోజుల్లోనే ప్రచారం ముగియనుంది. కానీ.. ఇంతవరకు కాంగ్రెస్ ప్రచారం అనుకున్న స్థాయిలో జరగడం లేదనేది క్షేత్రస్థాయిలో వినిపిస్తోంది.

### గ్రూపు తగాదాలు సరేసరి..

కాంగ్రెస్ పార్టీ అంటేనే గ్రూపు తగాదాలకు పెట్టింది పేరు. ఇప్పటికే కరీంనగర్ కాంగ్రెస్‌లో ఎన్ని గ్రూపులు ఉన్నాయో ఎవరికీ అర్థం కాదు. దాంతో ఎవరి అసంతృప్తిలో వారు ఉన్నారు. వీళ్లకు వీళ్లే సర్దుకునే పరిస్థితి లేక.. యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ విభాగాలను నిర్లక్ష్యం చేస్తున్నట్లుగా తెలుస్తోంది. దీనికితోడు యూత్ లీడర్లు సైతం ఏ నాయకుడి వెంట పోతే ఏ నాయకుడు ఫీల్ అవుతాడో అనే సందిగ్ధంలోనూ ఉన్నారు. ఎవరితో కలిసి ప్రచారం చేస్తే ఎవరికి కోపం వస్తుందో కూడా తెలియకుండా ఉంది. దాంతో ఎంతో ఫ్యూచర్ ఉన్న తాము లేనిపోని తలనొప్పులు తెచ్చుకోవడం ఎందుకని సైలెంట్ అయిపోయినట్లుగా తెలుస్తోంది. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల యువ నాయకులను పట్టించుకోకుంటే.. ఈ ఎన్నికల్లోనూ కరీంనగర్ అసెంబ్లీ ఫలితాలు చవిచూడక తప్పదని రాజకీయ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ఈ పరిణామం కాస్త ఇలాగే కొనసాగితే కాంగ్రెస్ గెలుపు కూడా అంత ఈజీ కాదనేది అంటున్నారు.

### ఎంపీ అభ్యర్థి ఎక్కడ ?

కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు అసలు ఎక్కడ ఉంటారో ఎవరికీ తెలియదు. ఆయనను కలవాలంటే ఫోన్ చేస్తే.. ఫోన్ లిఫ్ట్ చేయరు. అలా అయితే ఎలా ప్రచారం చేయడమని కార్యకర్తలే అంటున్నారు. కార్యకర్తలకు నాయకుడికి పరిచయం లేదు.. అసలు కలవడం కుదరదు.. ఇన్ని రోజుల్లో అతను ఎవరినీ కలిసింది లేదని యువజన నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలోనే ఇలా ఉన్నారు.. రేపు గెలిచినా ఓడినా ఇక్కడ ఉంటారా..? అని కార్యకర్తలు అయోమయంలో ఉన్నారు. ఈ గ్రూప్ రాజకీయాలు తట్టుకోలేక కాంగ్రెస్ పార్టీ నిండి బిజెపికి వలసల ప్రభావం ఎక్కువ అయ్యింది. రెండు రోజుల క్రితం తెలంగాణ ఉద్యమ కారుడు కుమార్, ఇతర నాయకులు బీజేపీలో చేరారు.

## బీఆర్ఎస్ ప్రచారం

**తెలంగాణ క్యాపిటల్, బెజ్జంకి:** రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ ఎంపీగా బోయినపల్లి వినోద్ కుమార్‌ను గెలిపించాలని బెజ్జంకి మండలంలోని గాగిల్లాపూర్‌లో తాజా మాజీ సర్పంచ్ అన్నాడి సత్యనారాయణ రెడ్డి ఉపాధి హామీ కూలీలను కోరారు. ఈ మేరకు సోమవారం ప్రచారం నిర్వహించారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే వినోద్ కుమార్‌ను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా కూలీలకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఆయనతోపాటు పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలు ఉన్నారు.



GENERAL NEWS

# కాంగ్రెస్ పార్టీవి చిల్లర రాజకీయాలు

**మాదిగలకు సీట్లు కేటాయించని**
**కాంగ్రెస్‌ను చిత్తుగా ఓడిస్తాం**
**బండి సంజయ్‌కే మాదిగల మద్దతు**
**ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి అనిల్**



**తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్ టౌన్:** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధత మీద అనేక సార్లు హామీలు ఇచ్చి వాటిని అమలు చేయకుండా మాదిగలను నమ్మించి ద్రోహం చేసిన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను ఈ ఎన్నికల్లో భూస్థాపితం చేయడమే మాదిగల లక్ష్యమని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి అనిల్ మాదిగ అన్నారు. సోమవారం ఆయన ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడారు. 2004 నుండి 2014 వరకు పదేళ్లు రాష్ట్రంలో, దేశంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎస్సీ వర్గీకరణ గురించి పట్టించుకోలేదని అన్నారు. ప్రధాన ప్రతిపక్ష స్థానంలో ఉండి కూడా కనీసం ఒక లేఖ కూడా రాయలేదన్నారు. ఎస్సీ వర్గీకరణ పట్ల చిత్తశుద్ధి లేని కాంగ్రెస్ పార్టీ కేవలం మాదిగల ఓట్లను దండుకోవడనికే కపట నాటకాలు ఆడుతున్నారని అన్నారు. ఎస్సీ వర్గీకరణ పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి లేని కాంగ్రెస్ కు మాదిగల ఓట్లు అడిగే అర్హత లేదని అన్నారు. అలాగే ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా మాదిగలకు కేటాయించని కాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడిద్దామని పిలుపునిచ్చారు. బీజేపీ రిజర్వేషన్లు మారుస్తోందంటూ కాంగ్రెస్ పార్టీ చిల్లర రాజకీయాలు చేస్తోందని, ఈ దేశంలో రిజర్వేషన్లు బలపరుస్తున్నది మోదీ ప్రభుత్వమే అని, అందుకు సాక్ష్యం మహిళలకు 33శాతం రిజర్వేషన్ ఇవ్వడం, ఎస్సీ వర్గీకరణను బలపర్చడం సాక్ష్యం అన్నారు. కాంగ్రెస్ పార్టీ వాయిస్ వీడియోలు ఎడిట్లు చేసుకుంటూ మాదిగ జాతిని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నదని పేర్కొన్నారు. వెలిచాల రాజేందర్ రావు మాటలు మాదిగ జాతి నమ్మదని పేర్కొన్నారు. కేసీఆర్ రాష్ట్రంలో పదేళ్లు అధికారంలో ఉండి ఎస్సీ వర్గీకరణపై చర్చ తీసుకోలేదని, పైగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాడిన మాదిగ బిడ్డల్ని జైలులో పెట్టిన క్రూరమైన వ్యక్తి అని అన్నారు. కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బండి సంజయ్‌కే తమ మద్దతు ఉంటుందని, అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని అన్నారు. ఈ సమావేశంలో ఇంజం వెంకటస్వామి, అవునూరి ప్రభాకర్, తునికి వసంత్, దండు అంజయ్య, తుంగ ఆంజనేయులు, ఎలగందుల భిక్షపతి, గుండా థామస్, తడగొండ శంకర్, కొత్తూరి రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక విధానాలపై
# పోరాటం ఉధృతం చేయాలి



**రైల్వే హమాలీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి**
**ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్**

**తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్:** కరీంనగర్ మండలం తీగలగుంటపల్లిలోని రైల్వే స్టేషన్ వద్ద గల రైల్వే హమాలీ కార్యాలయంలో హమాలీ కార్మికుల ఆధ్వర్యంలో మే డే138వ పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్ మాట్లాడుతూ.. నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశంలో 10 సంవత్సరాల పాలనలో పరిశ్రమల మూతపడి కార్మికుల బజారున పడేసిందని, కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు కరువై కోర్టు తీర్పులను పక్కనపెట్టి ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా కుదించి కార్మికులను కట్టు బానిసలుగా చేసే కుట్రకు ఒడిగట్టిందన్నారు. 24 గంటల పాటు రైల్వేస్టేషన్లో ఉంటూ ప్రజలకు సేవలు అందిస్తున్న రైల్వే హమాలీ కార్మికులను కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. కార్మికులందరికీ కేంద్ర ప్రభుత్వం ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి రైతులను మోసం చేశాడన్నారు. కులం పేరుతో మతం పేరుతో రాముడు దేవుడి మందిరాల పేరుతో ప్రజల్ని మరొకసారి మోసం చేయడానికి అనేక మాయ మాటలు చెబుతూ మన ముందుకు వస్తున్నారని అన్నా. ఇలాంటి మోసపూరితమైన నరేంద్ర మోడీ మాటలు ప్రజలు, కార్మికులు, రైతులు నమ్మవద్దని అన్నారు. కార్యక్రమంలో రైల్వే గూడ్స్ ట్రాన్స్‌పోర్ట్ హమాలీ అధ్యక్షుడు కాసెట్టి లక్ష్మయ్య, కార్యదర్శి గాండ్ల రమేష్, ఉపాధ్యక్షుడు దాసరి ప్రభాకర్, డైరెక్టర్స్ గందు మహేందర్, ఐతము రఘుపతి, జెట్టి రాజు, బొడ్డు శంకరయ్య, గాండ్ల రవీందర్, తంగేళ్లపెల్లి రాజు, కాసెట్టి శ్రీనివాస్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మిక సంఘం కమిటీ ఎన్నిక



**తెలంగాణ క్యాపిటల్, కొత్తపల్లి:** కొత్తపల్లి మండలం చింతకుంట ఎల్లమ్మ గుడి వద్ద సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ముత్యం శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో కొత్తపల్లి మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా పెరుమండ్ల ఆంజనేయులు, ఉపాధ్యక్షులుగా ఆరె పరుశురాం, బొమ్మ తిరుపతి, ప్రధాన కార్యదర్శిగా తీగల రాజు, కార్యవర్గ సభ్యులుగా కాసారపు శ్రీనివాస్, పురుషోత్తం శ్రీనివాస్, దుర్గం మల్లేశం, బుర్ర శంకర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీని ఉద్దేశించి జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ గీత కార్మికుల హక్కుల కోసం నిరంతరం ఈ కమిటీ పనిచేయాలని అన్నారు. రాబోయే కాలంలో గీత కార్మికులకు రావలసిన సంక్షేమ పథకాలు ప్రతి గీత కుటుంబానికి అందేవిధంగా కృషి చేయాలని తెలిపారు. ప్రతీ గ్రామంలో ఈతవనం పెంచుకోవడానికి 5 ఎకరాల ప్రభుత్వ భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పంజాల స్వామి గౌడ్, పెరమండ్ల వేణుగోపాల్ గౌడ్ పాల్గొన్నారు.

# విభేదాలు పక్కనపెట్టండి

**తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్ టౌన్:** కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గానికి సంబంధించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు గెలుపు కోసం కృషి చేయాలని, విభేదాలు పక్కన పెట్టి పనిచేయాలని కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల కో ఆర్డినేషన్ కమిటీ సభ్యుడు, మాజీ కార్పొరేటర్ ఆకారపు భాస్కర్ రెడ్డి సూచించారు. ఆయన అధ్యక్షతన 1,17,18,19,20,21,59 డివిజన్లకు కార్పొరేటర్‌గా పోటీ చేసిన వారితోపాటు డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఉదయం ఆరు గంటల నుండి 11 గంటల వరకు, సాయంత్రం ఐదు గంటల నుండి ఎన్నికల కోడ్ ముగిసే వరకు మీ డివిజన్లో ఇంటింటికీ కరపత్రాలు పంచుతూ ప్రచారం చేయాలని సూచించారు. ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరించాలన్నారు.




## రేపటి నుంచి సమ్మర్ క్రీడా కోచింగ్ క్యాంప్

**తెలంగాణ క్యాపిటల్, పెద్దపల్లి:** స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో గ్రామాలలో సమ్మర్ క్రీడా కోచింగ్ క్యాంప్‌లను నిర్వహించనున్నట్లు జిల్లా యువజన క్రీడశాఖ అధికారి ఏ.సురేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టర్ ఆదేశానుసారం మే 1 నుండి మే 31 వరకు ఉదయం, సాయంత్రం నెల రోజులపాటు డి.రమేష్ కోచ్ సమక్షంలో రేగడి మద్దికుంటలో టెన్నికాయిట్, వి.సురేందర్ ఆధ్వర్యంలో రాఘవపూర్‌లో హ్యాండ్ బాల్, ఏ.దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో వెన్నంపల్లిలో బాక్సింగ్, ఎం.రాజు ఆధ్వర్యంలో అప్పన్నపేటలో వాలీబాల్, బి.సతీష్ ఆధ్వర్యంలో జూలపల్లిలో వాలీబాల్, డి.రాజు ఆధ్వర్యంలో కాల్వ శ్రీరాంపూర్‌లో ఖోఖో, టి.కుమార్ ఆధ్వర్యంలో బొంపల్లిలో వాలీబాల్, జే.శ్రీవిష్ణు ఆధ్వర్యంలో కనగర్తిలో అథ్లెటిక్స్, ఎం.కొమురయ్య ఆధ్వర్యంలో నందిమేడారంలో వాలీబాల్, ఎండి అస్లాం కోచ్ ఆధ్వర్యంలో గర్రెపల్లిలో వాలీబాల్ క్రీడలలో శిక్షణ అందించనున్నట్లు తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యేను కించపరిచేలా
# మాట్లాడడం తగదు

**తెలంగాణ క్యాపిటల్, బెజ్జంకి:** కాంగ్రెస్ పార్టీ బెజ్జంకి మండల నాయకులు పలువురు మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌ను కించపరిచినట్లు మాట్లాడుతున్నారని, అది వారి స్థాయికి తగదని బెజ్జంకి మండలం బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షులు బిగుల్ల మోహన్ హితవు పలికారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రజావసరాలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రజల మెప్పు పొందాలి తప్ప, తమ నేతపై అనుచిత వ్యాఖ్యలు అసత్య ప్రచారాలను చేయటం మానుకోవాలని కోరారు. ఆయనతో పాటుగా యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ గణపురం తిరుపతి, విద్యార్థి విభాగం ఉపాధ్యక్షుడు బిగుల్ల దుర్గా సుదర్శన్, లింగాల బాబు, పొట్టపల్లి శివకృష్ణ, మామిళ్ల తిరుపతి తదితరులు ఉన్నారు.



## పకడ్బందీగా ధాన్యం కొనుగోళ్లు

**తెలంగాణ క్యాపిటల్, రామగిరి:** ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కమాన్‌పూర్ మండల కేంద్రం, గుండారం, రామగిరి మండలంలోని నాగేపల్లి, లద్నాపూర్ గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు.

GENERAL NEWS

# కేటీఆర్.. ఒక్క రేషన్ కార్డైనా ఇచ్చారా..?

**2009 నుంచి ఆయనే ఇక్కడి ఎమ్మెల్యే**

**రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**





**తెలంగాణ క్యాపిటల్, సిరిసిల్ల:** 'కేటీఆర్ 2009 నుండి ఇక్కడ ఎమ్మెల్యేగా ఉన్నారు. ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేకపోయారు. 15 సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉండి కనీస అవసరాలు ఎందుకు తీర్చలేదు' అని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సిరిసిల్ల నియోజకవర్గంలోని ముస్తాబాద్ మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో మంత్రి, సిరిసిల్ల డిసిసి అధ్యక్షుడు, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, సిరిసిల్ల కాంగ్రెస్ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి, కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు. ముస్తాబాద్ రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద జరిగిన కార్నర్ మీటింగ్‌లో మంత్రి మాట్లాడుతూ.. చేతిగుర్తుకి ఓటువేసి వెలిచాల రాజేందర్ రావును గెలిపించాలని కోరారు. 2004-14 మధ్య వైఎస్ఆర్ హయాంలో ప్రతీ ఒక్క హామీ అమలు చేశామని చెప్పారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత తెలంగాణ ఉద్యోగాల కల్పన, తెలంగాణ అభివృద్ధి కాకుండా వ్యక్తిగత అభివృద్ధికి బిఆర్ఎస్ ఉపయోగించుకుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఇచ్చిన 48 గంటల్లోనే హామీలు అమలు చేయడం ప్రారంభించామన్నారు. బిఆర్ఎస్, బిజెపి వాళ్లు వస్తే మీ హామీలు ఏమయ్యాయని నిలదీయండని సూచించారు. బీజేపీ 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్నారు.. 15 లక్షల ప్రతి ఒకరి ఖాతాలో వేస్తామన్నారని తెలిపారు. మాకు తోడుగా ఎంపిని గెలిపిస్తే మరింత అభివృద్ధి సాధ్యపడుతుందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ దేశంలో గెలవాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. 30 సంవత్సరాల తరువాత బీజేపీకి మెజారిటీ ఇచ్చిన హిందువులకు ఏం చేశారని ప్రశ్నించారు. ఇప్పుడు 400 సీట్లు అడుగుతున్నారు.. రిజర్వేషన్లు తొలగించి అదానీ అంబానీల పాలన తేవడానికా అని నిలదీశారు. దేశానికి నరేంద్ర మోడీ ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ముస్తాబాద్ బిఆర్ఎస్ నాయకులను దెబ్బలు తిన్నది జైలుకు వెళ్ళింది మీరు.. కానీ 10 మంది మాత్రమే కోటీశ్వరులు అయ్యారని ఆరోపించారు.

# కేటీఆర్ ఓ థర్డ్ గ్రేడ్ పర్సన్

**దొంగ బీ ఫారం ఇచ్చిన నీ అయ్యనడుగు.. రాజేందర్ రావు ఎవరో చెప్తాడు..**

**అమెరికాలో బాత్రూం కడిగిన నీకేం తెలుసు నా కుటుంబం గురించి**

**కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు**



**తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్ టౌన్:** 'థర్డ్ గ్రేడ్, దొంగ కల్వకుంట్ల తారక రామారావు మీడియా ముఖంగా వెలిచాల రాజేందర్ రావు ఎవరు అని అడుగుతున్నాడు అంట.. నాతో ఖర్చు పెట్టించి, అవసరం ఉన్నంత వరకు నన్ను వెంట తిప్పుకొని, ఎన్నికల్లో పోటీ చేయమని అభ్యర్థించి, చివరకు దొంగ బీ ఫారం ఇచ్చిన నీ అయ్య కెసిఆర్‌ని అడిగితే నేనెవరో చెబుతాడు' అని కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కరీంనగర్ గడ్డమీద పుట్టి, ఇక్కడే చదివి, ఇక్కడ జనాల మధ్య పెరిగిన తన గురించి అమెరికాలో బాత్రూంలు కడిగిన కేటీఆర్ మతిభ్రమించి మాట్లాడుతున్నారని, కరీంనగర్‌లో కాలు మోపితే స్థానిక ప్రజలు కేటీఆర్‌కు బడిత పూజతో స్వాగతం పలుకుతారని హెచ్చరించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం కరీంనగర్ నగరంలోని మంచిర్యాల చౌరస్తా, భగత్‌నగర్ చౌరస్తా, కాశ్మీర్ గడ్డ, రైతు బజార్ ప్రాంతాల్లో రోడ్డు షో నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ నగర అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్నర్ మీటింగ్‌లలో ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. స్మార్ట్ సిటీ పేరుతో కేంద్ర నుంచి వచ్చిన నిధుల్లో బండి సంజయ్, వినోద్‌లు 30శాతం వాటాను దొబ్బి తిన్నారని ఆరోపించారు. తాను ఎంపీగా గెలిచిన నెలలోపే పనులు ప్రారంభించి మూడు నెలల్లో మార్కెట్ భవనాన్ని పూర్తి చేసి రైతులకు కానుకగా ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశాలలో సమన్వయ కమిటీ చైర్మన్, పీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆకారపు భాస్కర్ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్నారెడ్డి, సమన్వయ కమిటీ సభ్యులు నడిపెల్లి అశోక్ రావు, మహమ్మద్ ఆరిఫ్‌లతోపాటు ఆయా డివిజన్లకి చెందిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఇన్చార్జులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఉపాధి కూలీలకు మహిళా

# చట్టాలపై అవగాహన

**తెలంగాణ క్యాపిటల్, పెద్దపల్లి:** పెద్దపల్లి మండలం భోజన్నపేట గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు మహిళా చట్టాలపై మహిళ సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం జెండర్ స్పెషలిస్ట్ స్వప్న అవగాహన కల్పించారు. బేటీ బచావో, బేటీ పడావో గురించి, మహిళల హక్కులు, చట్టాలపై, అత్యవసర సమయంలో సంప్రదించవలసిన హెల్ప్ లైన్ నెంబర్స్, సఖీ కేంద్రం సేవలు, లేబర్ కార్డు ప్రాధాన్యత, సుకన్య సమృద్ధి యోజన వంటి కేంద్ర రాష్ట్ర పథకాలపై, ప్రమాద బీమా గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో భోజన్నపేట గ్రామ పంచాయతీ కార్యదర్శి దివ్య, కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్లు అన్యాయం చేశారు..

**నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన కాంగ్రెస్‌తోనే సాధ్యం**

**రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్**



**తెలంగాణ క్యాపిటల్, రామగుడం:** పదేళ్లు అధికారంలోకి ఉండి బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలు రాష్ట్రానికి అన్యాయం చేశా యని, ఆ పార్టీలను తరమికొడుదామని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ పిలుపునిచ్చారు. కార్నర్ మీటింగ్‌లో భాగంగా 11,12,13,33 డివిజన్ అధ్యక్షులు, కార్పొరేటర్స్ ఆధ్వ ర్యంలో పార్లమెంటు అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ తరఫున ఎన్నికల ప్రచారం చేశారు. వంశీ కృష్ణను భారీ మెజారిటీతో గెలిపిం చాలని కోరారు. నిరుద్యోగులందరికీ ఉద్యోగ కల్పన కాంగ్రెస్‌తోనే సాధ్యమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల లో హామీ ఇచ్చిన గ్యారంటీ పథకాలను చిత్తశుద్ధితో అమలు చేస్తుందని చెప్పారు. బీజేపీ, బీఆర్ఎస్ అవినీతితో, అధిక ధరలతో, నిరుద్యోగంతో ప్రజలను మోసం చేశాయని విమర్శించారు. పెద్దపల్లి నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే, వారి నాయకులు ఇసుక, మట్టి మాఫీయా చేసి ప్రజా సంపదను, రైతులను తాలు పేరిట అడ్డగోలుగా దోచుకున్నారని అన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక తరుగు పేరిట నిలువు దోపిడీ అనేది లేకుండా, వడ్ల కటింగ్ లేకుండా రైతులందరికీ మేలు చేశామని తెలియజేశారు.

TELANGANA CAPITAL
తెలంగాణ క్యాపిటల్
నిజం.. నిజాయితీ.. నిబద్ధత
www.telanganacapitalnews.com

GENERAL NEWS

# మే 8న ఎములాడకు మోదీ రాక?

### మోదీ సభ విజయవంతంపై బీజేపీ ఫోకస్

### సభను సక్సెస్ చేయాలని కార్యకర్తలకు సంజయ్ పిలుపు

### శక్తి కేంద్ర ఇంఛార్జీలతో సమావేశం





**తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్:** పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ వచ్చే నెల 8న కరీంనగర్ పార్ల మెంట్ నియోజకవర్గంలో ప్రచారం నిర్వహించే అవకాశముంది. ఈ మేరకు ప్రధానమంత్రి కార్యాలయం నుండి రాష్ట్ర కార్యాలయానికి సమాచారం పంపింది. పార్టీ వర్గాల సమాచా రం మేరకు.. ఆరోజు ఉదయం కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని వేముల వాడలో పర్యటిస్తారు. ప్రధాని రాక సమాచా రాన్ని అందుకున్న జిల్లా నాయకత్వం సభాస్థలి, ఏర్పాట్లపై దృష్టి సారించింది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ తొలిసారి వేములవాడ రానున్న నేపథ్యంలో దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన ఎములాడ రాజన్నను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించేలా పార్టీ నాయకత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఉదయం 10 గంటలకు రాజన్న దర్శనానంతరం ఎములాడలో ఏర్పాటు చేసే భారీ బహిరంగ సభకు హాజరై మోదీ ప్రసంగించేలా షెడ్యూల్‌ను ఖరారు చేయనున్నారు. ప్రధాని పర్యటన పూర్తి షెడ్యూల్ రెండు, మూడు రోజుల్లో అధికారికంగా వెల్లడయ్యే అవకాశముంది.

**శక్తి కేంద్ర ఇంఛార్జీలతో మీటింగ్**

మరోవైపు సోమవారం ఎంపీ కార్యాలయంలో కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ శక్తి కేంద్ర ఇంఛార్జీల సమావేశం జరిగింది. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్ కుమార్‌తోపాటు రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జి.మనోహర్ రెడ్డి, జిల్లా ఇంఛార్జ్ మీసాల చంద్రయ్య, పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ రావు, అసెంబ్లీ కన్వీనర్ దుబ్బాల శ్రీనివాస్, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ, కార్పొరేటర్లు అనూప్, కాసర్ల ఆనంద్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సంజయ్ ప్రధాని మోదీ ఈనెల 8న కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఎన్నికల ప్రచారం నిర్వహించే అవకాశం ఉందని తెలిపారు. వేములవాడలో బహిరంగ సభను ఏర్పాటు చేయాలని యోచిస్తున్నామని, సభను దిగ్విజయవంతం చేసేలా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని కోరారు. అందులో భాగంగా ప్రధాని ఎన్నికల ప్రచార బహిరంగ సభాస్థలిని ఎంపిక చేసేందుకు రేపు మధ్యాహ్నం వేములవాడ వెళ్లనున్నారు. సభాస్థలి ఎంపిక అనంతరం జిల్లా, నియోజకవర్గ ముఖ్య నేతలతో సమావేశమై మోదీ సభ ఏర్పాట్లపై చర్చించనున్నారు.

**బీజేపీలోకి కొనసాగుతున్న చేరికలు**

పార్టీలో చేరికలు కొనసాగు తూనే ఉన్నాయి. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సిరిసిల్ల అసెంబ్లీ నుండి ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ తరపున పోటీ చేసిన పత్తిపాక సురేష్ ఆధ్వ ర్యంలో పలువురు నాయకులు కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరారు. వీరం దరికీ కాషాయ కం డువా కప్పి బీజేపీలోకి సాదరంగా ఆహ్వానిం చారు. సిరిసిల్ల నియోజకవర్గానికి చెందిన పిస్క వెంకటేశ్, బుదారం సదానంద్, బీమని నగేశ్, కొంపల్లి మురళి, గుడ్ల సురేష్ కుమార్, శ్రీధర్, దాసరి వెంకటేశ్, ఆడెపు లక్ష్మణ్, సత్యవికాస్, బలుసాని అనిల్, తుపాకుల రమేశ్, శివపురం శ్రీనివాస్, బోగ కనకయ్య, శ్రీరాం విష్ణు, బూర పవన్, పల్లె ప్రశాంత్ తదితరులు బీజేపీలో చేరారు. అట్లాగే కరీంనగర్‌లోని లక్ష్మీనగర్ 31వ డివిజన్‌కు చెందిన మాజీ కాంగ్రెస్ నేత వి.కిశోర్ గౌడ్ ఆధ్వర్యంలో పలువురు కాషాయ కండువా కప్పుకున్నారు. వీరిలో వి.నర్సింహరాజు, బి.నవీన్, కె.నాగరాజు, జి.సాయికిరణ్, జి.మణిదీప్, జి.సాయి క్రిష్ణ, జి.సాయి కుమార్, జి.శివ, పి.అంజి, పి.శ్రీనివాస్, ఎండీ.హస్సన్ అన్సార్, టి.నిరంజన్, ఏ.అరుణ్, మీనార్ ఖాన్, వి.రాకేశ్ తదితరులు బీజేపీలో చేరిన వారిలో ఉన్నారు. ఇల్లంతకుంట మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుల్లు నారాయణసహా పలువురు నాయకులు సైతం ఎంపీ కార్యాలయానికి వచ్చి బండి సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరారు.




## ఇథనాల్ అనుమతులు రద్దు చేయాలి

### ఎంపీపీ లింగాల నిర్మల లక్ష్మణ్

**తెలంగాణ క్యాపిటల్, బెజ్జంకి:** మండలంలోని గుగ్గిళ్ళ, నర్సిహులపల్లి గ్రామ పరిసర ప్రాంతాలలో ఏర్పాటు చేస్తున్న ఇథనాల్ పరిశ్రమలకు ఇచ్చిన అనుమతులను రద్దు చేయాలని కోరుతూ బెజ్జంకి ఎంపీపీ లింగాల నిర్మల లక్ష్మణ్ సోమవారం గ్రామస్తులతో కలిసి మండల పరిషత్ సమావేశంలో తీర్మానం చేసిన పత్రంతో హైదరాబాద్‌లోని రాష్ట్ర కాలుష్య అధికారికి, రాష్ట్ర పరిశ్రమల శాఖకు, రాష్ట్ర ప్లానింగ్ కమిషన్‌కు ఆయా గ్రామస్తులతో కలిసి వినతిపత్రాలను సమర్పించారు. నర్సింహుల్లపల్లి గ్రామానికి అతి సమీపంలో గుగ్గిల్ల తిమ్మాయపల్లి గ్రామానికి చేరువలో ఇథనాల్ ఫ్యాక్టరీలకు తమకు తెలియకుండా అనుమతులను తెచ్చుకున్నారని, వాటిని రద్దు పరచాలని విన్నవించుకున్నారు. ఆ ఫ్యాక్టరీల వల్ల బెజ్జంకి, ముత్తన్నపేట, దాచారం, పోతారం, బెజ్జంకి క్రాసింగ్, శంకర్ నగర్, రామ్ సాగర్, గ్రామాలకు ఫ్యాక్టరీ ఏర్పాటుతో వాయు, జల కాలుష్యం కానుందని, ఈ ప్రాంతం ఎడారిగా మారబోతుందని వ్యవసాయ యోగ్యమైన భూములలో ఇలాంటి ఫ్యాక్టరీలను నిర్మించడం తగదని వారు కోరారు.

## అనుమతిలేని సమావేశంపై కేసు నమోదు



**తెలంగాణ క్యాపిటల్, గన్నేరువరం:** గన్నేరువరం మండలంలోని గుండ్లపల్లి గ్రామ సాయి ఫంక్షన్ హాల్‌లో సోమవరం ఎలాంటి అనుమతి లేకండా సమావేశం నిర్వహించారు. భోజనాలు ఏర్పాటు చేశారు. ఎంసిసి ఎలక్షన్ టీమ్ ఇంచార్జి శంకర్ ఫిర్యాదు మేరకు భోజనాలు ఏర్పాటు చేసిన వడ్డే ఆదిరెడ్డి, సాయి ఫంక్షన్ హాల్ యజమాని వడ్డే రాజిరెడ్డిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నరేష్ తెలిపారు.

## బియ్యం అందజేత



**తెలంగాణ క్యాపిటల్, గన్నేరువరం:** గన్నేరువరం మండలంలోని చొక్కరావుపల్లి గ్రామానికీ చెందిన బూర భూదవ్వ(84) మృతిచెందగా కుటుంబ సభ్యులను మండల పద్మశాలి కమిటీ సభ్యులు సోమవారం పర్మార్శించరు. బాధిత కుటుంబానికి బియ్యం అందచేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి మండల ప్రధాన కార్యదర్శి బూర శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తెల్ల రవీందర్, కోశాధికారి బొల్లి రవీందర్, వంగ సదానందం, ప్రచార కార్యదర్శి గాజుల లక్ష్మణ్, సభ్యులు ఒడ్నాల నర్సయ్య, ఒడ్నాల్ల తిరుపతి, బూర నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ క్యాపిటల్ పేపర్‌లో వార్తల కోసం ఈ నంబర్‌లో సంప్రదించగలరు : 92949 92992

GENERAL NEWS



# కరెంట్ ఇవ్వడానికి కాంగ్రెస్‌కు చేతనైతలేదు

**తెలంగాణ క్యాపిటల్, హుజూరాబాద్:** కాంగ్రెస్ ప్రభుత్వానికి రాష్ట్రంలో వ్యవసాయానికి కరెంటు సరఫరా చేయడానికి చేతనైత లేదని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ విమర్శించారు. సోమవారం హుజురాబాద్ మండలం (కందుగుల, కనుగుల గిద్ద) గ్రామాల్లో రోడ్ షో కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఆయనతో పాటు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు, జడ్పీ చైర్ పర్సన్ కనుమల్ల విజయ, టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ గెల్లు శ్రీనివాస్, మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, ఎంపీపీ రాణి సురేందర్ రెడ్డి, జడ్పీటీసి బక్కిరెడ్డి పాల్గొన్నారు. తెలంగాణ వచ్చాక భద్రాద్రి, యాదాద్రి పవర్ స్టేషన్ల నిర్మాణం చేసి వ్యవసాయానికి 24 గంటల కరెంటు ఇచ్చామని, తెలంగాణ రాక ముందు 7,778 మెగావాట్ల విద్యుత్ సరఫరా అయ్యేదని, కేసీఆర్ సీఎం అయ్యాక 26,000లకు పెంచినట్లు చెప్పారు. పదేళ్ళలో విద్యుత్ సమస్య తలెత్తకుండా వ్యవసాయానికి కరెంటు ఇచ్చామని తెలిపారు. తెలంగాణ సమస్యలపై కొట్లాడటానికి బీఆర్ఎస్ ఎంపీలు పార్లమెంట్‌లో ఉండాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీళ్లు ఎత్తిపోస్తే



కరెంటు బిల్లు వస్తుందని సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ భట్టి విక్రమార్క అంటున్నారని, వాళ్లకు చేతగాకనే గిసోంటి వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్ ఐదేళ్లలో బుడ్డ పైసా పని చేయలేదని అన్నారు. మోడీ పేరు చెప్పి రాజకీయం చేశాడని, ఇప్పుడు దేవుడి పేరు చెప్పి మళ్లీ రాజకీయం చేస్తున్నాడని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, బీజేపీలకు ఓట్లు వేస్తే ప్రజలు మళ్లీ కయ్యిలో పడతారని అన్నారు. ఖాజీపేట నుంచి హుజురాబాద్ మీదుగా మానకొండూర్ వరకు రైల్వే లైన్ అడిగినా ఇప్పటివరకు దాన్ని పట్టించుకునే వారు లేరని అన్నారు.

# పెద్దపల్లి బరిలో 42 మంది

### ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్

### ఏడుగురు అభ్యర్థులు నామినేషన్ల ఉపసంహారణ

**తెలంగాణ క్యాపిటల్, పెద్దపల్లి:** 2024 లోక్‌సభ ఎన్నికలలో పెద్దపల్లి పార్లమెంటు స్థానంలో ఏడుగురు అభ్యర్థులు నామినేషన్ విత్ డ్రా చేసుకున్నారని, పార్లమెంట్ బరిలో మొత్తం 42 మంది ఉన్నారని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో పెద్దపల్లి ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తాతో కలిసి అభ్యర్థులకు గుర్తులను కేటాయించారు. ఈ సందర్భంగా ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 వరకు 63 మంది అభ్యర్థులు 109 సెట్ల నామినేషన్ పత్రాలు సమర్పించారని, ఏప్రిల్ 26న నిర్వహించిన స్క్రూటినీలో వివరాలు అసంపూర్తిగా ఉండి, ఈసి నిబంధనలు పాటించని కారణంగా 14 మంది అభ్యర్థుల నామినేషన్ పత్రాలను తిరస్కరించామని తెలిపారు. పెద్దపల్లి పార్లమెంటు స్థానంలో నామినేషన్ పత్రాలు ఆమోదించిన 49 మంది అభ్యర్థులలో ఏప్రిల్ 29న సోమవారం ఉప సంహరణ గడువు ముగిసే వరకు మొత్తం ఏడుగురు నామినేషన్ పత్రాలను విత్ డ్రా చేసుకున్నారని తెలిపారు. స్వతంత్ర అభ్యర్థులైన గవ్వల శ్రీకాంత్, జాడి బాల్ రెడ్డి, మోటం రవీందర్, జుమ్మిడి గోపాల్, జాడి ప్రేమ్ సాగర్, దుర్గం సమ్మయ్య, దాగం సుధారాణి అభ్యర్థులు తమ నామినేషన్ లను విత్ డ్రా చేసుకున్నారని, నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసిన తర్వాత మొత్తం పెద్దపల్లి పార్లమెంటు స్థానంలో 42 మంది అభ్యర్థులు బరిలో ఉన్నట్లు రిటర్నింగ్ అధికారి తెలిపారు. ఎన్నికలలో పోటీ చేసే స్వతంత్ర అభ్యర్థులకు ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను పాటిస్తూ పారదర్శకంగా గుర్తుల కేటాయింపు చేశామని తెలిపారు. తెలుగు అక్షరమాల ప్రకారం బ్యాలెట్ పేపర్ లో క్రమ సంఖ్య ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులందరికీ గుర్తింపు కార్డులు అందిస్తామని, పోటీ చేసే అభ్యర్థులు వారి పోలింగ్ ఏజెంట్లను వివరాలు సమర్పిస్తే వారికి సైతం గుర్తింపు కార్డులు అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తా మాట్లాడుతూ, ప్రతి ఎన్నికలకు నిబంధనలు మారుతూ ఉంటాయని, ఎన్నికల సందర్భంగా మనమంతా తప్పనిసరిగా ఎన్నికల కమీషన్ నిర్దేశించిన నిబంధనలు తెలుసుకొని పాటించాలని అన్నారు. ఎన్నికల ప్రచార నిమిత్తం నిర్వహించే ప్రతి సమావేశం ర్యాలీ, సభలకు ముందస్తుగా అనుమతి తీసుకోవాలని, ఎన్నికల ప్రచారం కోసం వినియోగించుకునే ప్రతి ఖర్చు వివరాలు అభ్యర్థులకు కేటాయించిన పుస్తకాలలో నమోదు చేయాలని సూచించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎటువంటి ఫిర్యాదులు సలహాలు, సూచనలు ఉన్నప్పటికీ తనకు తెలియజేయాలని ప్రతిరోజు ఎన్టిపిసి గెస్ట్ హౌస్ లోని ఎంప్లాయిస్ ట్రైనింగ్ సెంటర్ హాల్ నెంబర్ 2లో ఉదయం 10 గంటల నుంచి 10-30 వరకు అందుబాటులో ఉంటానని అన్నారు. అభ్యర్థులంతా తప్పనిసరిగా సి విజల్ యాప్ డౌన్ లోడ్ చేసుకోవాలని, సి విజల్ యాప్ ద్వారా ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన లపై నేరుగా ఫిర్యాదు చేయవచ్చుని , వెంటనే సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో బరిలో ఉన్న అభ్యర్థులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్‌కు గుడ్ బై చెప్పిన బెజ్జంకి మాజీ సర్పంచ్ దంపతులు

**తెలంగాణ క్యాపిటల్, బెజ్జంకి:** బీఆర్ఎస్ పార్టీకి చెందిన తాజా బెజ్జంకి మాజీ సర్పంచ్ దేవనపల్లి మంజుల దంపతులు ఆ పార్టీకి గుడ్ బై చెప్పారు. గతంలో రెండు పర్యాయాలు సర్పంచ్‌గా పనిచేసిన మంజుల, భర్త ద్యావనపల్లి శ్రీనివాసులు ఆ పార్టీకి సోమవారం రాజీనామా చేశారు. ఈ మేరకు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావుకు, మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌కు రాజీనామా లేఖను పంపుతున్నట్లు వారు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా బెజ్జంకి మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు మచ్చ శేఖర్ ఆధ్వర్యంలో పలువురు పద్మశాలీలు సైతం బీఆర్ఎస్ పార్టీని వీడుతున్నట్లు సమాచారం. మండలంలోని రేగులపల్లి గ్రామానికి చెందిన బూర మధు ఆధ్వర్యంలో ఆ గ్రామంలోని 24 కుటుంబాల వారు కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు రాజకీయ వర్గాల ద్వారా తెలిసింది. ఈ చేరికలు సైతం మంగళవారం జరగనున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇంకా మండలంలోని పలువురు నేతలు పెద్ద ఎత్తున చేరే అవకాశాలు మెండుగా ఉన్నాయని అంచనా. ఈ చేరికలు కూడా కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సమక్షంలో బెజ్జంకి మండల పార్టీ కార్యాలయంలో మంగళవారం ఉదయం వేళ జరుగుతాయని తెలుస్తోంది.

## బేగంపేటలో సాఫ్ట్ బాల్ శిక్షణ శిబిరం

**తెలంగాణ క్యాపిటల్, బెజ్జంకి:** సిద్దిపేట జిల్లా క్రీడా ప్రాదికారిక సంస్థ ఆధ్వర్యంలో బెజ్జంకి మండలంలోని బేగంపేట గ్రామంలో గ్రామీణ క్రీడాకారులకు ఉచితంగా బాలబాలికలు తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకునేందుకు మే 1వతేదీ నుండి 31 తేదీ వరకు నెలరోజులపాటు వేసవి శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు వెగ్గలం సతీష్ కుమార్ ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరాన్ని బేగంపేటలోని ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్నట్లు, బాలబాలికలకు సాఫ్ట్ బాల్ క్రీడలో శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు. శిక్షణ ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు, సాయంత్రం నాలుగు గంటల నుండి 7 గంటల వరకు ఉంటుందని తెలిపారు.

## నేడు వడ్లూరులో ఎమ్మెల్యే మార్నింగ్ వాక్

**తెలంగాణ క్యాపిటల్, బెజ్జంకి:** బెజ్జంకి మండలంలోని వడ్లూరు గ్రామంలో మంగళవారం ఉదయం మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మార్నింగ్ చేయనున్నారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు గెలుపు కోసం గ్రామ పర్యటన చేయనున్నారని, అలాగే గ్రామ సమస్య లు తెలుసుకుంటారని స్పష్టం చేశారు. మండలంలోని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, కార్యకర్తలు, బూత్ కమిటీ సభ్యులు హాజరుకావాలని కోరారు.

## తండ్రిపై కొడుకు దాడి

**తెలంగాణ క్యాపిటల్, మల్లాపూర్:** మల్లాపూర్ మండలంలోని రేగుంట గ్రామంలో తండ్రిపై కొడుకు దాడి చేశాడు. కొన్ని సంవత్సరాల నుండి ఆస్తి పంపకాల విషయంలో ఇరువురి మధ్య తగాదాలు జరుగుతున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో సోమవారం తండ్రిపై కొడుకు శేఖర్ దాడి చేశాడు. తండ్రి రాజిరెడ్డిపై గడ్డపరాతో దాడి చేయగా తీవ్రంగా గాయప డిన తండ్రిని స్థానికులు జగిత్యాల ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు. పరిస్థితి విషమంగా ఉందని డాక్టర్లు చెప్పినట్లు సమాచారం.